క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ



కంప్యూటర్ అందజేస్తున్న వెంకటేశ్వరరావు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హైదరాబాద్‌కు చెందిన రిటైర్డ్ గెజిటెడ్ హెచ్‌ఎం కాకర్ల వెంకయ్య బుధవారం పోటు వెంకటేశ్వరరావు ద్వారా కంప్యూటర్‌ను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జయవాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకనకదుర్గ ఆలయంలో శాకాంబరీదేవి ఉత్సవాలు

హుజూర్‌నగర్ : పుష్యశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీ కనకదుర్గ ఆలయంలో రెండు రోజులు శాకంబరీ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రధాన పూజారి నరగిరినాథుని రంగ భట్టాచార్యులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా గురువారం అమ్మవారిని కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పూలతో శాకంబరీ దేవీగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ప్రత్యేక పూజలు, మహా అన్నదానం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విద్యార్థికి రూ.50 వేల ప్రోత్సాహకం



విద్యార్థికి నగదు అందజేస్తున్న దాతలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని సాయిబాబానగర్‌లో 9వ తరగతి విద్యార్థి కొత్త చైతన్య తనూజ్‌కు వాసవీ క్లబ్, వనితా లెజెండ్ క్లబ్ ఆధ్వర్యంలో జర్మనీకి చెందిన అనుముల ఆదిత్య, ఉపేందర్‌రావు, సుజాత నాగేశ్వరరావులు బుధవారం రూ.50 వేల ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ బచ్చు రామారావు, కార్యదర్శి ఉప్పలంచ సతీష్, స్వామి గోపి, వనిత క్లబ్ అధ్యక్షురాలు పబ్బతి స్రవంతి, సోమిశెట్టి స్రవంతి, వంగవీటి లోకేష్, కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరరావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, సుభాషిని, చిరంజీవి, ఉప్పాల రఘురామ్ వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మండల కేంద్రంలో తల్లిదండ్రులు కోల్పోయిన ముగ్గురు ఆడపిల్లలను సంరక్షిస్తున్న పిల్లల అమ్మమ్మ భీమా సైదమ్మకు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రూ.50 వేల ఆర్థికసాయం క్లబ్ పూర్వ అధ్యక్షుడు పోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కొణతం వెంకట్‌రెడ్డిలు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, జోన్ చైర్మన్‌లు బట్టు మధు, సత్యనారాయణరెడ్డి, సభ్యులు సుంకరి క్రాంతికుమార్, శ్రీనివాస్‌రెడ్డి, కె.రంగారెడ్డి, రమేష్‌బాబు, అంజయ్య, సైదులు, కనకయ్య, సూర్యనారాయణరెడ్డి, జాజిరెడ్డి, వీరయ్య, సీతారాంరెడ్డి, శ్రవంతి, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ ప్రమాద బీమా చెక్కు అందజేత



అరుణకు బీమా చెక్కు అందజేస్తున్న శ్రీధర్

నేరేడుచర్ల : నేరేడుచర్లకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త ఒంగోలు శేఖర్ ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందాడు. దీంతో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి మంజూరైన రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును బుధవారం శేఖర్ తల్లి అరుణకు నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్ అందజేశారు. పార్టీ బీమా చెక్కుతో పాటు డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి అందించిన రూ. 2 లక్షల ఆర్థికసాయం నగదును శేఖర్ తల్లి అరుణ పేరుతో పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యకమంలో బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

27న సర్వసభ్య సమావేశం

నడిగూడెం : 2024- 24 ఏడాదికి సంబంధించిన అభివృద్ధి పనుల ప్రణాళికను తయారు చేసేందుకు ఈ నెల 27న నడిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎస్‌డి.ఇమామ్ బుధవారం తెలిపారు. మండలానికి చెందిన శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

హుజూర్‌నగర్ : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వివిధ రకాల ఆటల పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అబ్దుల్ లతీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికల హక్కులపై అవగాహన కల్పించాలి

మఠంపల్లి : బాలికల హక్కులపై వారికి అవగాహన కల్పించాలని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండా నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన జాతీయ బాలికా దినోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం చదువు, క్రీడలలో రాణిస్తున్న విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కొండానాయక్, ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ చత్రునాయక్, డాక్టర్లు నాగేందర్, సుధాకర్, ఏఎన్‌ఎంలు, ఆశాలు, వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కస్తూరిబా బాలికల విద్యానిలయంలో..

మేళ్లచెరువు : మండల కేంద్రం పరిధిలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన, లింగ సమానత్వం అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఖోఖో ఆడుతున్న విద్యార్థినులు



మఠంపల్లి : మాట్లాడుతున్న ఎంపీపీ పార్వతి

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆటో కార్మికులకు న్యాయం



సమావేశంలో మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న

హుజూర్‌నగర్ : ఆటో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని బీఆర్‌ఎస్‌కేయూ ఆటో యూనియన్ నాయకులు సతీష్, శివాజీ, గోపి, లక్ష్మయ్యల ఆధ్వర్యంలో 200 మంది కార్మికులు హుజూర్‌నగర్ పట్టణంలోని మంత్రి ఉత్తమ్ క్యాంప్ కార్యాలయంలో ఐఎన్‌టీయూసీలో చేరారు. వారికి యరగాని నాగన్న ఐఎన్‌టీయూసీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చిన విధంగా ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12 వేలు అందజేస్తుందన్నారు. కేంద్రం తెచ్చిన జీఓ 106ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి ఉత్తమ్ ఆధ్వర్యంలో పేద ఆటో కార్మికులందరికీ ఇల్లు, ఇండ్ల స్థలాలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య, పట్టణ అధ్యక్షుడు పాశం రామరాజు, నాయకులు చింతకాయల రాము, ముక్కంటి, జానయ్య, రాజు, పవన్, సోను, సాయి పాల్గొన్నారు.

చెరువు భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ : నల్లచెరువు ఆక్రమణకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యుడు గువ్వల ఆంజనేయులు కోరారు. ఈమేరకు బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ నాగార్జునరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. బూరుగడ్డ, గోపాలపురం గ్రామాల మధ్య సర్వే నంబర్ 130లో ఉన్న 136 ఎకరాల విస్తీర్ణం గల నల్లచెరువులో చేపల పెంపకం చేస్తూ 180 కుటుంబాలు జీవిస్తున్నామన్నారు. ఇటీవల నల్లచెరువులో నీరు అడుగంటిపోవడంతో చెరువు పక్కన ఉన్న కొందరు రైతులు చెరువులో బావుల తీస్తూ చెరువు శిఖం భూమిని ఆక్రమించుకుంటున్నారని, ఆక్రమణను అడ్డుకుంటే దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చెరువును కాపాడాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మత్స్య సంఘం సభ్యులు పొదిల నాగరాజు, వీరబాబు, గురవయ్య, నాగరాజు ఉన్నారు.

సమతుల ఆహారంతో రక్తహీనతకు చెక్

నడిగూడెం : సమతుల ఆహారంతో రక్తహీనత సమస్య తగ్గుతుందని ఎంపీపీ యాతాకుల జ్యోతి అన్నారు. రక్తహీనత ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 13 నుంచి 17 సంవత్సరాల విద్యార్థినులకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షల కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్.లక్ష్మీప్రసన్న, డాక్టర్.హత్యానాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న ఇవ్వడం హర్షణీయం

నేరేడుచర్ల : బీహార్ మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, జననాయక్ కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న ఇవ్వడం హర్షణీయమని బీసీ సంఘం నాయకుడు మెడిసనమెట్ల సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. కర్పూరి ఠాకూర్ శతజయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించినట్లు తెలిపారు.

కల్లు గీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సర్పంచ్, నాయకులు

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామంలో బుధవారం రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లు గీత కార్మిక సంఘం అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వట్టికూటి చంద్రకళనాగయ్య, సంఘం మండల అధ్యక్షుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నాయకులు రాములు, మండవ సైదులు, పండ్ల శ్రీను, బెల్లంకొండ వీరయ్య, బత్తిని గురవయ్య, ఉపేందర్, బత్తిని పుల్లయ్య, బెల్లంకొండ లక్ష్మయ్య, మామిడి భద్రమ్మ, సభ్యులు పాల్గొన్నారు.

'పది'లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల స్టడీ అవర్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ షరీఫ్

కోదాడఅర్బన్ : పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కోదాడ ఎంఈఓ ఎండీ సలీం షరీఫ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో గల ప్రభుత్వ వసతి గృహ సంక్షేమ అధికారి వంగపల్లి పద్మతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఏబీసీడీ గ్రూపులుగా విభజించి వెనకబడిన వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, స్వరూప, రేణుక, పద్మ, స్వాతి, ఉషా తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్షుడిగా నవాబ్ జానీ

హుజూర్‌నగర్ : తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం (టీజేఎస్ఎస్) నియోజకవర్గ అధ్యక్షుడిగా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన నవాబ్ జానీని నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యలక సైదులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఈ సంఘం పనిచేస్తుందని ఆయన తెలిపారు.

తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తున్నాం

హుజూర్‌నగర్ : సుధా బ్యాంక్ ద్వారా ఖాతాదారులకు తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తున్నామని సుధా కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మీలా మహాదేవ్, ఎండీ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని సుధా బ్యాంక్ ఆవరణలో నిర్వహించిన ఖాతాదారుల ఆత్మీయ సమ్మేళనంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. వ్యాపార, వాణిజ్య రంగాలకే కాకుండా వ్యవసాయ, ఉపాధి రంగాలకు, కుటీర పరిశ్రమలకు తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తున్నామని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 6 శాఖలు కలిగి గత 24 ఏళ్లుగా అన్ని బ్యాంకులకు దీటుగా ఖాతాదారులకు సేవలు అందిస్తున్నమని చెప్పారు. రాబోయే రోజుల్లో బ్యాంకు ద్వారా ఖాతాదారులకు మరిన్ని సేవలు అందుబాటులోకి తెస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ వైస్ చైర్మన్ పానుగోటి నిర్మల, డైరెక్టర్ కక్కిరేణి చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మాశెట్టి అనంత రాములు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలిశెట్టి నరసింహారావు, వ్యాపారవేత్త గజ్జి ప్రభాకర్, జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ పారుపల్లి చంద్రశేఖర్, బ్రాంచ్ మేనేజర్ సురేష్, బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న సుధా బ్యాంక్ ఎండీ పెద్దిరెడ్డి గణేష్

పాలేరు జలాలు అందించాలని ధర్నా

మోతె : మండలానికి పాలేరు జలాలు అందించాలని బుధవారం గోల్‌తండాలోని ఎస్సారెస్పీ కాల్వ వద్ద రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బుర్కచర్ల, గోల్‌తండా, అప్పన్నగూడెంతో పాటు పలు గ్రామాల రైతులు మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ నుంచి సాగు, తాగు నీరు అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోతె మండలం చివరి ఆయకట్టు ప్రాంతం కావడంతో ఎస్సారెస్పీ జలాలు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అటు పాలేరు జలాలు, ఇటు ఎస్సారెస్పీ జలాలు అందక ఆరుతడి పంటలు సాగు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. ఎస్సారెస్పీ జలాలను పాలేరు రిజర్వాయర్ లిఫ్ట్ ద్వారా అందించాలన్నారు. కార్యక్రమంలో ఎత్తిపోతల పథకం పోరాటాల కమిటీ సభ్యులు ధరావత్ నాగునాయక్, లక్ష్మణ్, నాగునాయక్, రాజు, కృష్ణ, సికిందర్, పూల్‌సింగ్, రవీందర్, నెహ్రూ, దేవేందర్, సక్రు, తదితరులు పాల్గొన్నారు.



గోల్‌తండా వద్ద ధర్నా చేస్తున్న రైతులు

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మఠంపల్లి : మండలంలోని కొత్తదొనబండతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు.. ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పలువురు అధికారుల వేషధారణలో ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణశ్రీ, ఉపాధ్యాయులు అబ్దుల్ మజీద్, ఎస్‌ఎంసీ చైర్మన్ రవి, విద్యార్థులు పాల్గొన్నారు.



స్వపరిపాలన వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

చిలుకూరులో అధ్వానంగా పారిశుద్ధ్యం



2వ వార్డులోని డ్రైయినేజీలో నిలిచిన మురుగు నీరు



పేరుకుపోయిన చెత్తాచెదారం

చిలుకూరు : మండల కేంద్రంలో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. మురుగు కాలువలు, రోడ్ల వెంట చెత్తాచెదారం దర్శనమిస్తోంది. 2వ వార్డులోని మురుగు కాలువలో మురుగు నీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. దీంతో జ్వరాలు భారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాకరు. గ్రామ పంచాయతీ పాలకవర్గం, అధికారులు తక్షణమే స్పందించి మురుగు కాలువలు శుభ్రం చేయించి, దోమలు మందు పిచికారీ చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందన

నడిగూడెం : మండలంలోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రణబోతు గణేష్‌రెడ్డి, షాహిద్ అలీలు జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఆ విద్యార్థులను పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమావతి, ప్రకాష్‌రెడ్డి, కె.వేణుగోపాలరావు, అక్షపతి, షాకీర్ మీర్జా, నర్సింహారెడ్డి, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం శౌరి, ఉపాధ్యాయులు

సమగ్రాభివృద్ధికి కృషిచేస్తా

చిలుకూరు : మండల సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆర్థిక సంఘం నిధులపై ఎంపీటీసీలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. 2024- 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలానికి 28 లక్షల 12 వేల 917 రూపాయల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన 42 పనులలో మండలంలో చేపట్టాల్సిన పనులను ఎంపిక చేసి ఎంపీటీసీల తీర్మాణంతో ఈ నిధులతో పనులు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు జానిమియా, ఎంపీడీఓ ఈదయ్య, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బండ్ల ప్రశాంతి

సాగర్ నీరు విడుదల చేయాలి



చిలుకూరు : డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలో ఎండిపోయిన నల్లచెరువును పరిశీలిస్తున్న పరుశురాం, రైతులు

చిలుకూరు : తాగు, సాగు అవసరాలకు తక్షణమే సాగర్ నీటిని విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం చిలుకూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయకట్టులో పొలాలు ఎండిపోతున్నాయని, తక్షణమే సాగర్ నీటిని విడుదల చేసి చెరువులను నింపాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు జె.నరసింహారావు, పార్టీ సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి నాగాటి రాములు, నాయకులు బత్తిని వెంకటయ్య, ఎగ్గడి లింగయ్య, నారాసాని వెంకటేశ్వర్లు, యాదాల వీరస్వామి, లింగ మల్లయ్య, వీరమల్లు, గట్టు లింగయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : నాగార్జునసాగర్ ఎడమ కాలువకు రాష్ట్ర ప్రభుత్వం నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ మాడుగుల పరుశురాం డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని బూరుగడ్డలో ఉన్న నల్లచెరువును పలువురు రైతులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయకట్టు పరిధిలో బోర్లు, బావుల కింద 50 శాతానికి పైగా వరి సాగు చేశారని, భూగర్భ జలాలు అడుగంటిపోతుండటంతో పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. వెంటనే నీటిని విడుదల చేయాలన్నారు. ఆయన వెంట రైతులు యరగాని గురుస్వామి, సోమగాని నర్సింహయ్య, శ్రీను, కనకయ్య, నర్సయ్య తదితరులు ఉన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

నడిగూడెం : సమాజంలో స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని ఎంపీపీ యాతాకుల జ్యోతి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట సిరి ఫౌండేషన్ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణాభివృద్ధిలో వ్యవసాయం ప్రధానమైనదని, వ్యవసాయానికి తక్కువ పెట్టుబడి పెట్టి అధిక లాభాలు పొందే విధంగా రైతులను చైతన్యం చేయాలన్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఆదర్శ రైతులు వాసికర్ల శేషుకుమార్, మారిశెట్టి నర్సింహారావు, నాగిరెడ్డి వెంకటరెడ్డిలను ఘనంగా సన్మానించారు. కాగా, చిరుధాన్యాలు, దేవీ వరి వంగడాలు, ఛీడ, పీడల నివారణకు ఉపయోగించే కషాయాల ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో జెట్పీటీసీ బాణాల కవిత, తహసీల్దార్ హేమామాలిని, మండల వ్యవసాయాధికారి ఎం.రాజగోపాలరావు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, ఎంపీటీసీ గుండు శ్రీను, సిరి ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకుడు మొలుగూరి గోపి, పాతకొట్ల శ్రీను, డాక్టర్.కత్తి వెంకటేశ్వర్లు, వేపూరి పర్వతాలు, గుండెపంగు రమేష్, గడ్డం మల్లేష్, బాణాల నాగరాజు, దున్నా రాజు, కుడుముల రాంబాబు, రైతులు పాల్గొన్నారు.



నడిగూడెంలో సిరి ఫౌండేషన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ జ్యోతి, తదితరులు

వైభవంగా తిరుపతమ్మ కల్యాణం

మోతె : మండల కేంద్రంలో బుధవారం తిరుపతమ్మ కల్యాణాన్ని పూజారులు వేదమంత్రోత్సవాల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణస్వామి దంపతులు కల్యాణ మహోత్సవంలో పీటలపై కూర్చొని కల్యాణం నిర్వహించారు. తిరుపతమ్మ మాలధారులు ఆట పాటలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ మాలధారులు, తదితరులు పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు, స్వాములు

బైక్ ర్యాలీని జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ వ్యతిరేక విధానాలను ఖండిస్తూ హుజూర్‌నగర్ మండల కేంద్రంలో ఈ నెల 26న నిర్వహించబోయే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు తంగెళ్ల వెంకటచంద్ర, చింతకుంట్ల వీరయ్య, భిక్షం, కాశీం, వీరస్వామి, వెంకటేశ్వర్లు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హుస్సేన్

హుజూర్‌నగర్ జట్టుకు ప్రథమ బహుమతి



నేషనల్ ఓటర్స్ డేను పురస్కరించుకొని బుధవారం సూర్యాపేటలో ఉద్యోగులకు నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రథమ బహుమతి గెలుచుకున్న హుజూర్‌నగర్ నియోజకవర్గ జట్టు.

అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

సూర్యాపేట : సూర్యాపేట మున్సిపాలిటీలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో జరిగిన అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అవినీతికి కారకులైన కాంట్రాక్టర్లు, అధికారులు, గతంలో అధికారంలో ఉన్న పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ (ప్రజాపంథా) పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. 2014 నుంచి 2023 ఎన్నికల వరకు మున్సిపాలిటీలో జరిగిన ప్రతీపనిని కాంట్రాక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి, అతడి అనుచరులకు మాత్రమే అప్పగించారని, ఈ పనుల్లో భారీగా అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. మినీ ట్యాంక్ బ ండ్ అభివృద్ధి పనులు ఎనిమిదేళ్లుగా కొనసాగిస్తూనే ఉన్నారని, కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నా అభివృద్ధి మాత్రం జరగడం లేదన్నారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, జిల్లా ఉపాధ్యక్షురాలు సూరం రేణుక, కోశాధికారి జయమ్మ, డివిజన్ నాయకులు రమేష్, సయ్యద్ పాల్గొన్నారు.